ANDHRA JYOTI VIJAYAWADA. Regd. No. H/VJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం

★★★ Telephones : 74212, 74213

ఎడిటర్ నార్ల వెంకటేశ్వరరావు

1 2 1981

సంపుటి 15
సంచిక 58

విజయవాడ, ఆగస్టు 28 1974 బుధవారం

4 పేజీలు
25 పైసలు

వింత శిశు జననం

నాసిక్ ఆగస్టు 27— ఇక్కడ ఎవిల్ అను పత్రికలో నేడు ఒక స్త్రీకి వింత శిశువు జన్మించింది మూడు తలలు నాల్గు చేతులు వున్నాయి పుగబిడ్డగా పుట్టిన ఈ శిశువు సజీవంగానే వుంది తలలలో ఒకటి మిగిలినవాటికంటె చిన్నదిగా వుంది

మూడు భిన్న సంస్కృతుల చరిత్ర

న్యూఢిల్లీ ఆగస్టు 27— అసన్‌సోల్‌లో పురాతత్వ పరిశోధకులు నిర్వహించిన త్రవ్వకాల వలనలగా క్రీస్తుపూర్వం 2 100 వ సంవత్సరం నుంచి క్రీ శకం రెండవ శతాబ్దివరకు వరుసగా వచ్చిన మూడు సాంస్కృతిక యుగాల చరిత్ర వెలుగులోకి వచ్చినట్లు భావిస్తున్నారు. ప్రాచీనమైన మొదటి రెండు సంస్కృతులు రాగి యుగానికి చెందినవి కాగలవని విశ్వసిస్తున్నారు ఉజువాని సమీపానగల కమాతా అనే ప్రదేశంనుంచి లభ్యమైన నమూనాలు రాగి యుగానంతరాన్ని సూచిస్తున్నాయి. ఈ ప్రాచీన ప్రదేశంలో ఇప్పటి సరం సాంస్కృతికంగా సంబంధాలు కలిగివున్నట్లు కూడా భావిస్తున్నారు.

ఉపరాష్ట్రపతిగా శ్రీ బి. డి. జట్టి ఎన్నిక

కాంగ్రెసు అభ్యర్థికి 521, ప్రతిపక్షాల అభ్యర్థికి 141 ఓట్లు

న్యూఢిల్లీ ఆగస్టు 27—

భారత ఉప రాష్ట్రపతిగా శ్రీ బి డి జట్టి నేడు ఎన్నికైనారు

శ్రీ జట్టికి 521 ఓటు. ప్రతిపక్షాల అభ్యర్థి శ్రీ ఎస్. ఇ. హోరాకు 141 ఓట్లు వచ్చాయి

పార్లమెంటు ఉభయ సభలలో ఓటు చేసిన సభ్యులలో 78 7 శాతం ఓట్లు శ్రీ జట్టికి లభించాయి. శ్రీ హోరాకు అనుకూలంగా 21 3 శాతం ఓట్లు వచ్చాయి.

ఉప రాష్ట్రపతి ఎన్నిక రిటర్నింగ్ ఆఫీసర్ ఎన్నిక వలితాన్ని ప్రకటిస్తూ మొత్తం పది ఓట్లు చెల్లలేదని అందు వల్ల వాటిని తిరస్కరించటం జరిగిందని పేర్కొన్నారు. 40 మంది సభ్యులు ఓటింగ్‌కు వాల్గొనలేదు.

పార్లమెంటు ఉభయ సభలలో మొత్తం సభ్యులు 767 మంది వున్నారు. ఈ సభ్యులందరు ఉప రాష్ట్రపతి ఎన్నికలో ఓట్లు చేయడానికి ఎలక్టొరల్ కాలేజీలో ఓటర్లే

కమ్యూనిస్టు పార్టీకి చెందిన 36 మంది. ముస్లింలీగ్ సభ్యులు ఎనిమిదిమంది తమ పార్టీ ఆదేశాల మేరకు ఓటింగ్‌లో పాల్గొనలేదు

పార్లమెంటు ఉభయ సభలలో మొత్తం ఎనిమిది—రాజ్యసభలో మూడు. లోకసభలో అయిదు బకీలు వున్నాయి.

ఉదయం ది 10 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4 గంటలకు జరిగింది మొదటి మూడు గంటలు చాలా చురుకుగా సాగింది అన్నట్లే మొత్తం 563 మంది సభ్యులు ఓటు చేశారు.

చివరి రెండు గంటలలో 109 మంది ఓట్లు వేశారు

ఓట్ల లెక్కింపు సాయంత్రం ఆరు గంటలకు ప్రారంభమైంది వలితం లెక్కింపు పూర్తయిన పిమ్మట ప్రకటించారు

తొలివారలు

న్యూఢిల్లీ ఆగస్టు 27— ఉపరాష్ట్రపతి ఎన్నిక సందర్భంగా నేడు జరిగిన పోలింగ్‌లో మధ్యాహ్నం 1—30 గంటలకు దాదాపు 30 శాతం మంది ఓటు చేశారు

ఉపరాష్ట్రపతి పదవికి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ బి డి జట్టి ప్రతిపక్షాల అభ్యర్థి శ్రీ ఎస్ ఇ హోరాల మధ్య ముఖాముఖి పోటీ జరుగుతున్నది.

పోలింగ్ ప్రారంభమైన మూడున్నర గంటలలో పార్లమెంటు సభ్యులలో దాదాపు 81 శాతం మంది ఓటు చేశారు

ఓటు చేసినవారిలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ వుపప్రధాని దేవీలాల్ కేంద్ర మంత్రులు వివిధ పక్షాల నాయకులు వున్నారు

మొత్తం 759 మంది సభ్యులలో 669 మంది ఓటు చేశారు వీరిలో 498 మంది కాంగ్రెసు సభ్యులు కూడా వున్నారు

పార్లమెంటులో 30 మంది సభ్యులుగల కమ్యూనిస్టు పార్టీ ఎనిమిదిమంది సభ్యులు గల ముస్లింలీగ్ ఓటింగ్‌లో పాల్గొనవలదని తమ సభ్యులకు ఆదేశించారు

పోలింగ్ ప్రారంభమైన మొదట కొద్ది నిమిషాలలో పోలింగ్ ఒక మోస్తరుగా జరిగింది

మొదటి 30 నిమిషాలలో ఓటు చేసిన వారిలో కేంద్ర మంత్రులు శ్రీ ఫఖరుద్దీన్ అలీ అహమద్ శ్రీ కొత్తపల్లి సుబ్రహ్మణ్యం, శ్రీ డి. పి. ధర్, శ్రీ డి కె బరువా త్రిపురి తులు వున్నారు.

రాష్ట్రపతి ఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థిని బలపరచిన డి. ఎం. కె ఉప రాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల అభ్యర్థి శ్రీ హోరాను బలపరచాలని నిర్ణయించింది.

పార్లమెంటు ఉభయసభలలో మొత్తం సభ్యుల సంఖ్య 759 కాగా కాంగ్రెసుపార్టి బలం 500.

పార్లమెంటు ఉభయసభలలో పార్టీల బలాబలాలు.

లోకసభ: కాంగ్రెసు 350. మార్క్సిస్టు పార్టీ 26 సి. పి. ఐ 24 జనసంఘ్ 20. డి ఎం కె. 10. సంస్థా కాంగ్రెసు 12 యు ఐ పి. జ 14 స్వతంత్రపార్టీ 7. సోషలిస్టు 5. ఎ. డి. ఎం. కె అయిదు. ఆర్ ఎస్. పి. మూడు. కేరళకాంగ్రెసు మూడు ముస్లింలీగ్: మూడు. ఫార్వర్డ్‌బ్లాక్ రెండు. వి కె డి రెండు. ఇండిపెండెంట్లు 13. ఖాళీలు అయిదు.

రాజ్యసభ: కాంగ్రెసు 140. డి. ఎం. కె 12 సి పి ఐ 14 జనసంఘ్ 11 సంస్థాకాంగ్రెసు 11 వి కె డి. తొమ్మిది మార్క్సిస్టు: ఏడు. ముస్లింలీగ్: అయిదు స్వతంత్ర. మూడు. సోషలిస్టు: రెండు ఆకాలీదళ్: రెండు. ఎ డి. ఎం. కె రెండు ఫార్వర్డ్‌బ్లాక్ (మార్క్సిస్టు): ఒకటి. పి. డబ్ల్యు. పి: ఒకటి యు. డి. ఎఫ్ ఒకటి. పి. ఎస్. పి ఒకటి రిపబ్లికన్: ఒకటి. ఎ పి. హెచ్ ఎల్. పి: ఒకటి. ఇండిపెండెంట్లు 11. నామినేటెడ్: 11. ఖాళీలు: మూడు.

భారత ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన శ్రీ బి డి జట్టి

లోకం తీరు

"ఆ జ్యోతిష్కుడి మాట పట్టుకుని గోళ్ళుగిల్లుకుంటూ తూర్చోక, ఈసారైనా మంత్రి పదవి కోసం గట్టిగా ప్రయత్నించండి!"

సైప్రస్ సమస్యపై రష్యా సూచనకు అమెరికా తిరస్కృతి: టర్కిష్ నాయకులతో వాల్డీమ్ చర్చలు

వాషింగ్టన్ ఆగస్టు 27— సైప్రస్ సమస్యపై అంతర్జాతీయ సమావేశం జరగాలన్న సోవియెట్ యూనియన్ సూచనను అమెరికా విన్న తిరస్కరించింది ఈ సమస్య పరిష్కారానికి మరొక ఫోరమ్ ఏర్పాటుచేయడం వల్ల ఉపయోగం వుండబోదని అమెరికా పేర్కొన్నది

విదేశాంగశాఖ ప్రతినిధి రాబర్ట్ అండర్సన్ ఒక ప్రకటనలోనూ సోవియెట్ ప్రతిపాదన ఆ వివాదంలోని ప్రధానపక్షాలు అయిన సైప్రస్‌లోని గ్రీక్, టర్కిష్ ప్రతినిధులను, దాని పాత సంరక్షకులకి హామీ విచ్చిన బ్రిటన్, గ్రీస్ టర్కీ ఆమోదయోగ్యమైన పద్ధతిలో సమస్య ఎటి అభ్యంతరంలేదని పేర్కొన్నారు.

సైప్రస్‌నుంచి విదేశ సేనలను ఉపసంహరించుకోవాలని, ఈ సమస్యపై సైప్రస్, గ్రీస్, టర్కీ, బ్రిటన్ సంయుక్తంగా 15 దేశాల ప్రతినిధుల సమావేశం జరగాలని సోవియెట్ యూనియన్ చేసిన ప్రతిపాదనను తాము అమోదిస్తున్నట్టు గ్రీస్ ఈ వరకే పేర్కొన్నది

టర్కిష్ నాయకులతో వాల్డీమ్ సుదీర్ఘ చర్చలు

అంకారా, ఆగస్టు 27— నమితి ప్రధాన కార్యదర్శి కర్ట్ వాల్డీమ్ నిన్న రాత్రి మొత్తం దీనిని ఆ ప్రదేశంనుంచి ఉపసంహరించుకోనడానికి టర్కిష్ ప్రతిపక్ష నాయకులతో సైప్రస్ సమస్యపై మదీర్ఘమైన చర్చలు జరిపాడు ఆ తరువాత అయన పత్రికల వారితో మాటాడుతూ సైప్రస్ శాంతి పరిరక్షణలో తిరిగి ప్రవేశించగలవన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశాడు.

ఈ సంప్రతింపులు వచ్చే 48 గంటలలో ప్రారంభం కాగలవని కాని అంచనాలన్నవి ప్రతి ఒక్కరు ప్రస్తుత ప్రతిష్టంభనను అధిగమించాలని భావిస్తున్నట్టు ఆయన చెప్పాడు

టర్కిష్ ప్రధాని బులెంట్ ఎజెవిట్‌తో వాల్డీమ్ మూడు గంటలపేపు చర్చలు జరిపాడు.

టర్కిష్ సైప్రియట్ నాయకుని ప్రకటన

నికోసియా ఆగస్టు 27— సైప్రస్ సంక్షోభాన్ని భద్రత సమితి జనరల్ అసెంబ్లీకి తీసుకువెళ్ళే విషయంలో సైప్రస్‌లో స్వతంత్ర టర్కిష్ రిపబ్లిక్‌ను నెలకొల్పగల మని టర్కిష్ సైప్రియట్ నాయకుడు డెంక్టాష్ నిన్న ప్రకటించాడు.

సైప్రస్‌పై గ్రీక్ సైప్రియట్స్ గెరిల్లా యుద్ధాన్ని ప్రారంభించిన పక్షంలో మొత్తం దీవిని ఆక్రమించుకోనడానికి టర్కీ యత్నించగలదని అయన హెచ్చరించాడు.

రష్యాకు గ్రీస్ సమాధానం

ఏథెన్స ఆగస్టు 27—సైప్రస్ సంక్షోభం ఎ ష్కారానికి సూచించిన పతకానికి గ్రీస్ తన ఆమోదాన్ని తెలియజేస్తూ సోవియెట్ యూనియన్‌కు గ్రీస్ అధికార రీత్యా వర్తమానం ఎపింది

సంవత్సరం పొడుగునా కిరోసిన్ కొరత: లోకసభలో వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 27— 1974-75 సంవత్సరం మిగతా కాలానికి అవసరమైన దానికన్నా కిరోసిన 15 నుంచి 20 శాతం తక్కువ లభిస్తుంది.

పెట్రోలియం, రసాయనాలశాఖ సహాయ మంత్రి షా నవాజ్ ఖాన్ నేడు లోకసభలో ఈ విషయం చెప్పారు.

ఈ కాలానికి 30 లక్షల టన్నుల కిరోసిన్ లభ్యమవుతుందని ఆయన తెలియజేశారు.

ఈ సంవత్సరం క్రూడాయిల్, తదితర పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతికి 1140 కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యం కేటాయింపు అవసరం కాగలదని ఆయన చెప్పారు.

గుంటూరు జిల్లా గ్రామంలో సర్పంచ్ దారుణ హత్య

ఆంధ్రజ్యోతి ప్రతినిధి

గుంటూరు, ఆగస్టు 27— దర్శి సమితిపరిధిలోని ధర్మాపురం గ్రామంలో మొన్న పాయంత్రం పొలంవద్ద నిద్రిస్తున్న సర్పంచ్ శ్రీ పున్నం నారాయణను దారుణంగా హత్యచేసినట్టు ఇక్కడికి అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

పోలీసుల కథనం ప్రకారం శ్రీ నారాయణ పొలం వద్ద నిద్రిస్తుండగా ఎం. హనుమయ్య మరి 11 మంది అతనిపై దాడి చేసి మారణాయుధాలతో కొట్టి తీవ్రంగా గాయపరిచారు. మొండాన్ని వదిలి హంతకులు తలను ఎత్తుకొని పోయారు.

పోలీసులు సరస్తులకోసం గాలిస్తున్నారు. జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఆర్. ప్రభాకరరావు ఆ గ్రామానికి వెళ్ళి దర్యాప్తు జరిపారు.

మంగళగిరి టైర్ ఫ్యాక్టరీ పనులు త్వరలో ప్రారంభం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి

హైదరాబాద్ ఆగస్టు 27— గుంటూరు జిల్లా మంగళగిరిలో 28 కోట్ల వ్యయంతో నెలకొల్పబోతున్న పైప్రు ట్యూబుల ఫ్యాక్టరీ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి

ఇక్కడ లభించిన సమాచారాన్నిబట్టి రాష్ట్రప్రభుత్వ ఎగుమతి కార్యదర్శి శ్రీ ఎస్ భగవాన్‌దాస్ నేడు లండన్‌లో డన్‌లప్ కంపెనీతో ఒప్పందంపై సంతకాలు చేశారని తెలుస్తున్నది డన్‌లప్ కంపెనీ ఈ ఫ్యాక్టరీకి సాంకేతిక సహాయం చేస్తున్నది

ఈ పరిశ్రమ కొత్త మోటార్ ఫ్యాక్టరీలో ఎక్కడానికి అవసరమైన వెల్డింగ్ సిలిండర్లు రాష్ట్ర పరిశ్రమికాభివృద్ధి సంస్థ మరొక కొత్త మోటార్ కోసం చూస్తున్నదని కూడా తెలుస్తున్నది.

ఈ పైప్లు, ట్యూబుల ఫ్యాక్టరీలో కొత్త మోటార్‌గా వుండేందుకు ఒక ప్రాథమిక సిద్ధ లెట్ కంపెనీ ఎంపికలను వ్యక్తం చేసినట్లు తెలుస్తున్నది.

శ్రీ భగవాన్‌దాస్ విదేశాలనుంచి పెట్టుబడులతో తిరిగి వచ్చిన ఆ అంశంలో ప్రమాణికి విషయంలో అంతిమ నిర్ణయం తీసుకుంటారని తెలుస్తున్నది.

ఇది ఇలా వుండగా ప్రధాన ప్రమోటర్లయిన రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి సంస్థ ఫ్యాక్టరీకి సంబంధించిన ముగిలిన పనులను కొనసాగిస్తున్నదని తెలుస్తున్నది.

శ్రీ భగవాన్‌దాసుకు ఐక్యరాజ్య సమితిలో పదవి ?

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. భగవాన్‌దాస్ ఐక్యరాజ్యసమితిలో పనిచేసే నిమిత్తం విదేశాలకు వెళ్ళిపోతున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ప్రణుకటం విదేశాలలోవున్న శ్రీ భగవాన్‌దాస్, తిరిగి వెళ్ళడానికి ముందు ముఖ్యమంత్రిని కలుసుకోనగా, శ్రీ భగవాన్‌దాస్ ఐక్యరాజ్య సమితిలో పని చేయడానికి వెళ్ళాలని అనుకుంటున్నట్లు తనకు తెలుపుతూ తరువాత శ్రీ పెంగళరావు అన్నట్లు కూడా తెలిసింది.

రెండు నెలలలో రెవిన్యూ బోర్డు సభ్యుడు శ్రీ ఎ కృష్ణస్వామి శ్రీ భగవాన్‌దాస్ స్థానంలో ప్రధాన కార్యదర్శి అయ్యే అవకాశాలున్నాయి

ఇది ఇలా వుండగా అధికారులు గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి శ్రీ కె వి సూర్యనారాయణను పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టరుగా నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది

ఇప్పటివరకు అర్థశాఖలోవున్న డాక్టర్ వి కృష్ణారావు వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్‌గా అయ్యారు

అటవీ శాఖ కార్యదర్శిగా శ్రీ చూడామణి నారాయణ స్థానంలో మాజీ వర్కర్ కార్యదర్శి శ్రీ గింగోపాధ్యాయ నియమితులయ్యారు.



తుపాకి గొట్టం ద్వారా అధికారం వస్తుందన్న మావో అభిప్రాయంతో శ్రీ జయప్రకాశ్ ఏకీభవిస్తున్నారట.

'గుప్తధనం చెలామణిలోకి రావడానికి అనుమతించము'

—రాజ్యసభలో శ్రీ గణేష్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 27— గుప్తధనం చెలామణిలోకి రావడానికి అనుమతించడంలో మని ఆరిక శాఖ స్టేట్ మంత్రి శ్రీ కె ఆర్. గణేష్ నేడు రాజ్యసభలో స్పష్టంచేశారు

శ్రీ వీరేంద్రపాటిల్ అడిగిన ప్రశ్నకు అయిన సమాధానమిస్తూ గుప్తధనం చెలామణిలోకి రావడానికి అనుమతించడమంటే గుప్తధనం జ్యాపితంకడానికి తోడ్పడమే కాగలదని అన్నారు.

గుప్తధనాన్ని సమగ్ర పద్ధతుల ద్వారా అరికట్టాలన్నదే ప్రభుత్వ దృఢ సంకల్పమని ఆయన చెప్పారు.

బ్లాక్ మార్కెట్లు, పన్నులు ఎగవేసేవారు, వంటి విద్రోహ శక్తుల నివారణలో అంతరంగిక భద్రతా చట్టాన్ని వినియోగిస్తారా అని శ్రీ ఎస్. ఎస్. మరిస్వామి ప్రశ్నించగా ఆర్థిక నేరాల గురించి ఎత్తి చేసిన లా కమిషన్ కూడా అటి తర్వాత గురించి సిఫారసు చేయలేదని. అందువల్ల వారికి అంతరంగిక భద్రతా చట్టాన్ని వర్తింపజేయడం సాధ్యపడదని మంత్రి సమాధానం చెప్పారు

వాంఛూ కమిటీ సిఫారసులను పొందుపరచిన బిల్లు ప్రస్తుతం పార్లమెంటు ముందు కలదని శ్రీ గణేష్ చెప్పారు ఆ బిలును పని అమోదించినప్పుడు పన్నులు ఎగవేసే వారిని, అవినీతిగా ఇతరు నేరాలు చేసిన వారిని తరిమేంగా శిక్షించడానికి అవకాశం ఏర్పడగలదని అయన వివరించారు

పన్నుల ఎగవేతను గురించి విరుచుకుపడడానికి పెద పారిశ్రామిక సంస్థల లెక్కలను అడాయం పన్నుల శాఖ ప్రతులు పరిశీలిస్తున్నదని కూడా శ్రీ గణేష్ తెలియజేశారు

ఆదాయం పన్ను మదింపుకు సంబంధించిన పిక్కు కేసులను ప్రభుత్వం వరిశీలిస్తున్నదని కూడా మంత్రి వెల్లడించారు.

అందువల్ల కొంతమంది వ్యాపారులు ఇళ్ళ ఆదాయం పన్ను శాఖ అధికారులు దాడులు జరిపారని అయన సెలవిచ్చారు.

ఇద్దరు యాత్రికులతో కొత్త సోయుజ్ నౌక ప్రయోగం

మాస్కో, ఆగస్టు 27— సోవియెట్ యూనియన్ కొత్తరోదసీనౌక "సోయుజ్ 15" ను విజయవంతంగా ప్రయోగించినట్టు వెడ సోవియెట్ అధికార వార్తాసంస్థ టాస్ ప్రకటించింది

ఈ రోదసీ నౌకకు లెఫ్టినెంట్—కర్నల్ గెన్నాడి పడుమనోవ్. ఎయిర్ ఇంజినీర్ లెవ్ డెమిన్‌లు చోదకులుగా వున్నారని టాస్ ప్రకటించింది.

టాస్ ఇచ్చిన ఈ దినపత్ర వివరాలు వెల్లడిచేసింది

సోయుజ్—15 రోదసీ నౌకను భారత కాలమానం ప్రకారం సోమవారం రాత్రి 1—28 గంటలకు ప్రయోగించారు. ఇందులో ఇద్దరు యాత్రికులు వున్నారు. వారు రోదసీ యాత్ర చేయడం ఇదే ప్రథమం

డెమిన్‌కు ఇద్దరు యాత్రికులకన్నా పెద్దవయస్కుడైన కుమారుడు. ఒక మనుమడు వున్నారు. కావున తాతగారున్న వ్యక్తి రోదసీ యాత్రలో పాల్గొనడం ఇదే ప్రథమం.

సోయుజ్—14 యాత్రతో ప్రారంభమైన పరిశోధనలను, ప్రయోగాలను కొనసాగించడం ఈ కొత్త ప్రయోగం లక్ష్యం. అంటే సోయుజ్—15 రోదసీ యాత్రికుల శిక్షణ కేంద్రంలో ప్రవేశించారు అంటే అలెగ్జెనోవ్ రోదసీలో ప్రవేశపెట్టిన తర్వాత తక్కువమైన రోదసీ యాత్ర జరిపిన రోజులలో అతడు రోదసీ యాత్రికుడుగా శిక్షణ పొందడం ప్రారంభించాడన్నమాట. అతని అరేళ్ళ కుమారుడు. మూడు సంవత్సరాల కుమార్తె వున్నారు.

1969 లో తొలి అంతరిక్ష పరిశోధన కేంద్రాన్ని స్థాపించడంలో, సోయుజ్—15 యాత్రికులకు శిక్షణ గరపడంలో ప్రముఖ పాత్ర వహించిన రోదసీ విజేత కొరనోవ్ వారినోవ్ ఈ నూతన ప్రయోగాన్ని గురించి చెబుతూ ఇలా అన్నారు.

'యాత్రికులు ఇద్దరు కడు సమర్థులు. ఈ యాత్ర సన్నాహాలు జరపడంలో వారు ఎన్నో అగ్నిపరీక్షలను ఎదుర్కొన్నారు. లెఫ్టినెంట్ పడుమనోవ్, లెఫ్టినెంట్ డెమిన్ ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిభావంతంగా నిర్వహించారు. వారు యాత్రకు తగినవారుగా వున్నారో లేదో తెలుసుకోనడానికి పరిశీలనలు జరిపిన నిపుణుల బృందం వారి శక్తి సామర్థ్యాలను చూచి మిక్కిలి సంతృప్తి పొందింది. ఈ యాత్రను నిర్వహించడానికి వారు అత్యంత సమర్థులై వున్నారని నిపుణులు ప్రకటించారు'

బ్రిటిష్ రేడియో వెల్లడి

లండన్, ఆగస్టు 27— సోవియెట్ యూనియన్ ఇద్దరు యాత్రికులతో సోయుజ్—15 రోదసీ నౌకను జయప్రదంగా ప్రయోగించినట్లు నిన్న రాత్రి బిబిసి రేడియో ఎడిన్‌బర్గ్ కేంద్రం వెల్లడించింది.

సోవియెట్ యూనియన్ పూర్వపు రోదసీ ప్రయోగాలను కూడా దగ్గరగా గమనించిన శ్రీ జోస్ఫ్ పెర్రి ఈ కొత్త ప్రయోగాన్ని భారత కాలమానం ప్రకారం నిన్న రాత్రి 1—30 గంటలకు విశ్వహించినట్టు తెలియజేశారు

స్టార్ హోమో కూడా సోయుజ్ నౌక ప్రయోగాన్ని యాచించే సంకేతాలను పంపించినట్టు బ్రిటిష్ రేడియో, కేంద్రం నిర్వాహకులు తెలియజేశారు.

సమ్మెకాలంలో పత్రికలలో రైల్వేశాఖ ప్రకటనలు

వివరాలు వెల్లడించడానికి ఉప మంత్రి తిరస్కృతి: ప్రతిపక్ష సభ్యుల నిరసన

న్యూఢిల్లీ, ఆగస్టు 27— రైల్వే కార్మికుల సమ్మె కాలంలో పత్రికలలో, ఆగ్నేయ రైల్వేలు వార్తాపత్రికలకు ఇచ్చిన అడ్వర్టైజ్‌మెంట్ల వివరాలను వెల్లడించడానికి ప్రభుత్వం నిరాకరించడం నేడు లోకసభలో ప్రతిపక్ష సభ్యుల తీవ్ర నిరసనకు దారితీసింది.

ఈ విషయమై ప్రతిపక్ష సభ్యులు పదే పదే ప్రశ్నించగా ఈ విషయాన్ని రహస్యంగా ఉంచవలసివున్నదని కాబట్టి దాన్ని వెల్లడించజాలమని రైల్వే ఉప మంత్రి శ్రీ బరేషి బదులుచెప్పారు.

దానిపై ప్రతిపక్ష సభ్యులు స్పీకర్‌ను ప్రశ్నించగా అది ఏ విధంగా రహస్య సమాచారమో తెలియజేయాలని మంత్రిని స్పీకర్ కోరారు

ఈ వివరాలను వెల్లడించడానికి లేగడ రేడియో, సమాచార శాఖ మంత్రి నిరాకరించారని అందువల్ల దీనిపై అయనతో సంప్రతింపులు జరపడానికి తనకు కొంత వ్యవధికావాలని శ్రీ బరేషి స్పీకర్‌ను కోరారు.

దీనిపై ప్రతిపక్ష సభ్యులు 15 నిమిషాల పాటు తీవ్ర నిరసనలు తెలియజేసిన తర్వాత తన సహ మంత్రితో చర్చలు జరపడానికి తనకు కొంత వ్యవధి కావాలని శ్రీ బరేషి స్పీకర్‌ను కోరారు.

దీనిపై ప్రతిపక్ష సభ్యులు 15 నిమిషాల పాటు తీవ్ర నిరసనలు తెలియజేసిన తర్వాత తన సహ మంత్రితో చర్చలు జరపడానికి తనకు కొంత వ్యవధి కావాలని శ్రీ బరేషి స్పీకర్‌ను కోరారు.

ఈ వివరాలను వెల్లడించడానికి లేగడ రేడియో, సమాచార శాఖ మంత్రి నిరాకరించారని అందువల్ల దీనిపై అయనతో సంప్రతింపులు జరపడానికి తనకు కొంత వ్యవధిక

1974 ఆగస్టు 28 ఆదివారం	1974 ఆగస్టు 29 సోమవారం
శ్రీ ఆనంద నామ సంవత్సర ఉ. రా. శుద్ధ ఏకాదశి: పూ 4.05 పూర్వాషాఢ రా॥11.47 వర్జ్యం: ఉ॥ 8.08 నుంచి 9.12 వరకు	శ్రీ ఆనంద నామ సంవత్సర ఉ. రా. బహుళ ద్వాదశి. పూ॥ 5.51॥ ఉత్తరాషాఢ రా॥ 2.13 వర్జ్యం: ఉ॥ 8 36 నుంచి 10.22 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

వ్యాగన్లలో నిల్వలు

"కరువుకారకి కోటి విద్యలు" అన్నట్టు, అక్రమ లాభాలకు అనేక మార్గాలు. లాభాలపై దాహం పెరుగుతున్నకొద్దీ, వాటిని ఆర్జించడానికి మార్గాలు పెరుగుతున్నాయి.

మొన్న పార్లమెంటులో వెల్లడైన ఒక విషయాన్ని చూడండి: నిత్యావసర వస్తువులతో నిండిన వ్యాగన్లు వందలాదిగా వారాల తరబడి రైల్వే స్టేషన్లలో నిలిచిపోతున్నవట. గడువు తీరిపోయినా వ్యాపారస్తులు వాటినుంచి సరకును దించరు. ఒకవేళ దించినా, వాటిని గుడ్స్ షెడ్డులలోనే నిల్వ వుంచుతున్నారు.

రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ ఖురేషి మొన్న లోకసభలో వెల్లడించిన దాన్నిబట్టి ఈ విధంగా ఒక్క న్యూఢిల్లీ స్టేషన్ వద్దనే 661 వ్యాగన్లు నిలిచిపోయివున్నాయి. మరొక 302 వ్యాగన్లనుంచి సరకును దింపినా, అది గుడ్స్ షెడ్డులలోనే మిగిలిపోయింది ఈ విధంగా నిల్వవుంచిన సరకులో ఆహార ధాన్యాలు, వస్త్రధాన్యాలు, సబ్బులు, అగ్గిపెట్టెలు, టైర్లు, పేపరు, ఇనుము, సిమెంటు, బొగ్గు, మరెన్నో వస్తువులున్నాయి

నిత్యావసర వస్తువుల దొంగ నిల్వలను వెలికితీయడానికి ప్రభుత్వాలు బహుముఖంగా విశ్వప్రయత్నం చేస్తున్నాయి కొన్ని రాజకీయ పక్షాలుకూడా తమంతట తాము ఇందుకు ఉద్యమాలను సాగిస్తున్నాయి. కాని, ప్రభుత్వానికి చెందిన రైల్వేయార్డులలో, స్టేషన్లలోనే ఈ విధంగా అక్రమమైన నిల్వలు వుండడం, ఈ నిల్వలను ప్రభుత్వానికి చెందిన శాఖలే వినియోగపడడం ఆశ్చర్యకరం.

సరకులు దించని వ్యాగన్లు నిలిచిపోయిన స్టేషన్లను కూడా శ్రీ ఖురేషి పేర్కొన్నారు. అవన్నీ ఉత్తర భారత ప్రాంతంలోనివి మరి ఈ విధంగా, మిగిలిన రాష్ట్రాలలోని స్టేషన్లలో ఎన్ని వందల, ఎన్నెన్ని వేల వ్యాగన్లు నిలిచిపోయి వున్నవో ఊహించుకోవలసిందే.

నిత్యావసర వస్తువులకు కొరత సృష్టించడానికి, వాటి ధరలను పెంచి అక్రమ లాభాలు ఆర్జించడానికి ఇదొక మార్గం. దీన్ని అరికట్టడానికి డెమరేజ్ వార్ఫేజ్ ఛార్జీలను పెంచుతామని శ్రీ ఖురేషి గత శనివారంనాడు రాజ్యసభలో హెచ్చరించారు. కాని, ఈ ఛార్జీలను పెంచినంతమాత్రాన ఈ అక్రమ పద్ధతి నిర్మూలన కాగలదా? పెంచిన ఛార్జీలతో కలిపి సరకులను పించి ప్రజలనుంచి తమ నష్టాన్ని రాబట్టడానికి వ్యాపారస్తులు ప్రయత్నించరా?

సోమవారంనాడు లోకసభలో శ్రీ ఖురేషి మరొక ప్రకటన చేస్తూ వ్యాగన్లనుంచి సరకులను ఖాళీ చేయడానికి గరిష్ఠ వ్యవధిని 22 రోజులనుంచి వారం రోజులకు తగ్గిస్తామని, ఇందుకోసం అవసరమైతే రైల్వే చట్టాన్ని సవరిస్తామని చెప్పారు. నిజానికి ఇది కూడా చాలదు. ఈ విధ చర్యలతోపాటు, బుద్ధిపూర్వకంగా సరకులను దింపడంలో ఆలస్యం చేసేవారిని కఠినంగా శిక్షించడానికి కూడా చర్యలు గైకొనాలి. వ్యాపారస్తుల అక్రమ పద్ధతులవల్ల ఇటు కృత్రిమంగా వస్తువులకు కొరత ఏర్పడి ధరలు పెరగడమేకాక, మరొక పైపున వ్యాగన్లకు కొరతకూడా ఏర్పడుతుంది. వస్తువుల రవాణాకు అంతరాయం ఏర్పడుతుంది ఈ దృష్టినుంచి చూచినా, ఇది రైల్వే శాఖ కఠిన చర్యలు తీసుకోవలసిన విషయంగా పరిగణించక తప్పదు.

రైల్వేలకు కలుగుతున్న నష్టాలను వాటి నిర్వహణలో జరుగుతున్న ఇట్టి అవకతవకలెన్నో కారణం. వీటివల్ల రైల్వేలు వస్తువుల రవాణా విషయంలో పెట్టుకున్న లక్ష్యాలను సాధించలేక పోతున్నాయి దాని ఫలితంగా రావలసిన ఆదాయాన్ని నష్టపోతున్నాయి. ఆ నష్టాన్ని భర్తీ చేసుకొనడానికి ప్రజలపై హెచ్చు రేట్ల రూపంలో, ఛార్జీల రూపంలో అదనపు భారాన్ని మోపుతున్నాయి. నిర్వహణ లోపాలను తొలగించుకున్నవాడు, తన సామర్థ్యాన్ని పెంచుకున్నవాడు, నిజానికి రైల్వేలు ఇప్పటవలె భారీనష్టాలకు లోను కానక్కరలేదు.

కల్తీ నిరోధానికి పబ్ ఇన్‌స్పెక్టర్ల నియమకం

మంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 27— వైద్య, ఆరోగ్యశాఖ పరీక్షలలో ఆహారం, మందుల కల్తీ నిరోధక కార్యక్రమాలు వ్యవస్థీకరించే ప్రత్యేక డైరెక్టరేటును త్వరలో నిర్మించబడినట్లు చేయబడుతున్నారు. ఈ పథకం లో భాగంగా 21 జిల్లాలలోను జిల్లాకు ఒక పబ్ ఇన్‌స్పెక్టరును నియమిస్తారు.

ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కె. రాజమల్లు ఈ విషయాలను నేడిక్కడ పత్రికాగోష్ఠిలో వెల్లడిస్తూ, దీనికి ఏడాదికి రెండు లక్షల వ్యయం అవుతుందన్నారు.

ప్రస్తుతం కల్తీ నిరోధక వ్యవహారాలు పర్యవేక్షించడానికి హోదాలేనిది ఐ. జి. హోదాలో ఒక డైరెక్టరు, నలుగురు పోలీసు అధికారులు వున్నారు. ఈ శాఖను పూర్తి హంగులతో ఏర్పరచడానికి ఏడాదికి కోటి రూపాయలు ఖర్చవుతుందని ఈ పథకం మహాత్మ్యాన్ని ప్రదర్శించారు వుండిన శ్రీ రాజమల్లు వివరించారు.

మరి దుకాణ, ఆహార పదార్థాల కల్తీ నిరోధక డైరెక్టరు శ్రీ వి. భాస్కర్ కృషి మంత్రి సమీక్షిస్తూ గత జూలై 29వ తేదీ ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి గత మూడు వారాలలో రెండు లక్షల రూపాయల విలువైన మూడు. ఆహార ధాన్యాలు కల్తీ సరకులపై పట్టుకున్నట్లు చెప్పారు.

కోర్టుకు ఉపయోగించే తుత్తి తీరాలకు సంబంధించి 25 వేల విలువైన సిల్వర్ నైట్రేట్ కూడా స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

నగరంలో ఒక పట్టణపే పైడ్యుని వద్ద ఆమనత్తి పరిశీలనకు నిల్వలు పట్టుకున్నారు. నగరంలోని ఒక పెద్ద లేకుండా పెట్రోలియం, మార్టియా అమ్మకాలు ఒక దుకాణం మరి మెడ్స్ అండర్ స్టాండింగ్ చేసుకున్నారు. నగరంలోని కొన్ని మందుల వాడుక అలవాటైన వారికి మార్చియా, ఇతర మత్తు పదార్థాలు అమ్ముతున్నట్టు తెలుస్తున్నది

నగరంలో ఇటీవల ప్రారంభించిన ఒక నర్సింగ్ హోం ప్రభుత్వ ప్రివెంటివ్ మెడిసిన్ సంస్థలోని రక్తం దొంగిలించి, వేరేచోట్ బ్యాంకు నడుపుతున్నదని అనుమానిస్తున్నట్లు మంత్రి చెప్పారు. ప్రివెంటివ్ మెడిసిన్ సంస్థలోని ముగురు ఉద్యోగులు ఆ పోలీసుబ్లడ్ బ్యాంకులో పనిచేస్తున్నట్టు కూడా తెలుసుకున్నట్టు ఆయన తెలిపారు దీనిపై విచారణకు ఆదేశించినట్టు చెప్పారు

నకిలీవన్న అన్న ఆహార వస్తువులను కనుగొనడానికి ఒక పథకం రూపొందించినట్టు మంత్రి వివరించారు

సెప్టెంబర్ మూడవవారంలో ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం విస్తరణ

ఉపముఖ్యమంత్రి పదవి వుండబోదని ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 26— సెప్టెంబర్ మూడవ వారంలో రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని. కాని ఉపముఖ్యమంత్రిగా ఎవరు నియమితులు కావడం లేదు. ప్రస్తుతం మంత్రివర్గ సభ్యులలో ఎవరిని తొలగించడం కాని, తొలగించడం కాని జరగదు. కాని వారిని మంత్రులుగా నియమించడం గాని జరుగదు.

ఈ రాత్రి ఢిల్లీనుంచి వచ్చిన ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు విలేకరులతో మాట్లాడుతూ, మంత్రివర్గ విస్తరణ గురించి తాను ఎవరితో ప్రస్తావించాడనని, విస్తరణ అవసరత వున్నదని అనుకూలత వున్నారని చెప్పాడు.

ఉపముఖ్యమంత్రి పదవి

ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా కనిపిస్తున్న ముఖ్యమంత్రి విలేకరుల ప్రశ్నలకు సమాధానాలు చెబుతూ, వర్తమాన రాజకీయాన్ని ఆమోదించిన తరువాత ఉపముఖ్యమంత్రి నియామక అవకాశం లేదుకదా అని వివరిస్తూ అన్నారు.

మంత్రివర్గ సభ్యుల నెరవేరినవా తొలగింపబడుతున్నారా అని అడగగా "జాగ్రత్త (మంత్రులను) ప్రలోభంగా నిద్రపోనివ్వండి, అలాంటివేమీ వుండవు" అని ఆయన చెప్పారు.

కొత్తగా ఎంతమందికి నియమించబడతారన్న ప్రశ్నకు సమాధానం చెప్పడానికి ఆయన నిరాకరించారు.

ఢిల్లీలోవుండగా ముఖ్యమంత్రి కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ ఎస్. డి. శర్మ, రక్షణ శాఖ మంత్రి శ్రీ జి. పి. ధార్, ఇంధన శాఖ మంత్రి శ్రీ కె. పి. సింగ్ తదితరులతో తర్చలు జరిపారు.

విలేకరులు ప్రశ్న కోడవాటికి జవాబు చెబుతూ, కాంగ్రెసు అధిష్ఠానవర్గం జిల్లా కాంగ్రెసు కమిటీలకు తుది రూపం ఇవ్వవచ్చునని, 2, 3 రోజులలో ఒక ప్రకటన వెలువడగలదని ఆయన చెప్పారు.

పి.వి.పి అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ ఈ మధ్యనే ఇ కాంగ్రెస్ లో చేరి వున్నారు.

స్త్రీలకు ప్రాతినిధ్యం

మంత్రివర్గంలో మహిళలకు, ఐహీనజనులకు ప్రాతినిధ్యం వుండాలనుకుంటున్నట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

మంత్రివర్గ విస్తరణ విషయంలో మార్గదర్శక సూత్రాలను వేటిని కేంద్రం తనకు సూచించకపోయినా, వచ్చే నెల రెండవ వారంలో తాను ఢిల్లీ వెళ్ళగలనని, అప్పుడు తాను కూడా ఖరారు చేయబడుతున్నట్టు శ్రీ వెంగళరావు వెల్లడించాడు.

ఇండో-పాక్ చర్చలపట్ల ప్రధాని భుట్టో వింత వైఖరి

న్యూఢిల్లీ, ఆగస్టు 26 — ఇండియాతో తర్చలను ఇదుటివే తమకాలా కాని పాలింపవలెనని తన ప్రభుత్వం నిర్ణయించుకుందని పాకిస్తాన్ ప్రధాని జుల్ఫీ భుట్టో వేసిన ప్రకటించారు.

పార్టీ మెంబరు ఉపయ పరిధి సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ పత్రికలు తమపై ఏమన్నప్పటికీ పట్టించుకోనని "తప్పు" ఏమి లేదని స్పష్టంచేశారు.

మరొక ఆరు నెలలాగు దేశంలో అత్యయిక పరిస్థితిని పొడిగించడానికి ప్రతిపాదించిన అధికార తీర్మానాన్ని పార్లమెంటు ఆమోదించింది.

వియత్నాం, పశ్చిమ ఆసియా, పెట్రోలు పదార్థాలపై తర్చలు జరుగుతున్నట్లు, అర్థంలేనంగా అగిపోవడం జరుగుతున్నదని భుట్టో ఉపన్యసించినట్టు రేడియో పాకిస్తాన్ ప్రకటించింది.

ఇండియాతో సమస్యలు పిల్లా ఒప్పందం కింద పరిష్కరించుకోదలుస్తున్నట్టు పాకిస్తాన్ ప్రకటి అన్నారు

తీర్మానం ఆమోదించబడినప్పుడు సభలో ప్రతిపక్షపు సభ్యులు లేరు. ప్రతిపక్షపు సభ్యులు అందరు వాకౌట్ తీసి సమర్పణతో సమావేశానికి అసంతృప్తి ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి.

వచ్చేనెలనుంచియు.పి.లో ఆందోళన: జయప్రకాశ్ మార్గదర్శకత్వాన

లక్నో, ఆగస్టు 26 — రాష్ట్రాన్ని పట్టి పీడిస్తున్న అవినీతి తొలగించడానికి సెప్టెంబర్ ఒకటవతేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అహింసాయుతంగా ఆందోళన ప్రారంభించడానికి ఉత్తరప్రదేశ్ యువ సమితి, విద్యార్థి సంఘం నేడు నిర్ణయించింది.

నిరసన దశలో సాగే ఆందోళన కార్యక్రమాన్ని ఈ సంస్థ ఏకగ్రీవంగా ఆమోదించింది.

రెండు రోజుల పాటు ఇక్కడ జరిగిన ఈ సంస్థ 800 మంది ప్రతినిధులు హాజరైనారు

వర్తోదయ రాయబారుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ మార్గదర్శకత్వాన ఆందోళన జరుగుతుంది.

ప్రజలకు జయప్రకాశ్ విజ్ఞప్తి

ప్రజాస్వామ్యాన్ని అర్థవంతంచేయడానికి అవినీతిని తొలగించడానికి కొనసాగుతూ ఆందోళన ప్రారంభించవలసినదని ఉత్తర ప్రదేశ్ ప్రజలను సర్వోదయ రాయబారు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ విజ్ఞప్తిచేశారు

ఆయన ఇక్కడ ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ, ప్రజా పోరాటం నిరసనతో నిస్తేజమైన హింసాకాండకు చిట్ట నివారణ నియంత్రణకు దారితీస్తుందని హెచ్చరించారు.

ప్రజల కష్ట నష్టాలను తొలగించడంలో ప్రధానమంత్రి ఇందిరా "జాతికి, ప్రజలకు కృతజ్ఞతపరిచేలా పనిచేస్తుందని ఆయన హెచ్చరించారు.

సదస్సు ఆల్ ఇండియా సర్వీసెస్ మేనేజరుగా శ్రీ సాధారణ పెన్షనర్ మొదటివారం అలహాబాద్ ఎదుటవిన్యాసాలను స్వీకరిస్తారు

మద్రాసుకు నీటి సప్లయి

ఆంధ్రప్రదేశ్ తిరస్కృతి

మద్రాసు, ఆగస్టు 27— మద్రాసు నగరానికి మంచినీటి సరఫరాను మెరుగుపరిచేందుకు కృష్ణా నది మీద ఇదు కట్టబోతున్న పథకం నుంచి నీటి సప్లయ్ చేయాలన్న కోర్కెను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తిరస్కరించింది.

ఆంధ్రప్రదేశ్ తరఫున వ్యాయంగా రావలసిన వాటా పొందినప్పటికీ, తమిళనాడుకు నీటిని తెలుగుగంగ నీటిలో కలిపి తమిళనాడు ముఖ్యమంత్రి వచ్చిన అభ్యర్థనను బదులుగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తెలిపారు.

ఈ సమాధానాన్ని నేడు తమిళనాడు అసెంబ్లీలో పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ పి యి ఎళ్ళుమలై తెలిపారు.

గంగా-కావేరి నదులను కలిపే విషయాన్ని ప్రస్తావించి, దానిపై పెట్టుబడి గైకొనవలసినది కేంద్రం మాత్రమేనని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తన ఎత్తుకు అనుకూలం ఒత్తిడి చేస్తున్నదని ఇందుకు మొదటి దశగా గోదావరి, పెన్నార్ నదులను కలపాలని కోరుతున్నదని ఆయన తెలియజేశారు.

ఈ ప్రయోజనాలకు విరుద్ధంగా రాసిన నివేదిక, గంగా-కావేరి పథకాన్ని ఆంధ్రప్రదేశ్ వ్యతిరేకిస్తున్నట్టు తెలియచేసిందని శ్రీ ఎళ్ళుమలై చెప్పారు నదీ జలాల సమస్యలపై జాతీయ విధానం రూపొందించడం మంచిదని కూడా ఆయన అన్నారు.

మావోతో జయప్రకాశ్ ఏకీభావం

లక్నో, 24—ఆగస్టు 26— తుపాకీ గొట్టం ద్వారా అధికారం వస్తుందన్న చైనా నాయకుడు మావోజేడాంగ్ అభిప్రాయంతో సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఏకీభవించారు.

అయితే తుపాకీ విప్లవమైన పాలకుల చేతులలో వుండాలని ఆయన అన్నారు.

ఇక్కడి ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ శ్రీ నారాయణ్, ప్రజాస్వామ్యంలో ప్రజలే పాలకులని, అందువల్ల తుపాకీ ప్రజలచేతులలో వుండాలని అన్నారు.

భారతదేశంలో ప్రజాస్వామ్యం ప్రజలు అయిదేండ్లకొకసారి ఓటు చెయ్యడమేనని శ్రీ జయప్రకాశ్ అన్నారు.

గుంటూరు సమస్యలు

మంచినీటి ఎద్దడి

పారిశ్రామిక, వాణిజ్య, విద్యా, వదితర రంగాలలో ముందడుగు వేసిన పట్టణం గుంటూరు పట్టణంలో ఇవాళ మూడు లక్షలకు పైగా వున్నది కాని, ఇంత మందికి సరిపడిన మంచినీటి సౌకర్యం మాత్రం లేదు.

పట్టణంలో మంచినీళ్ళ కొరత ఎక్కువయింది. ఇంత పరకు మంచినీటి కొరతకు భారీ ఎత్తున ప్రణాళికలు ఏమీవున్నట్టు కనిపించదు. ఏండ్ల గడువులో ఎలాగు సంవత్సరాల క్రితం ఇరవై లక్షల లీటర్లకు పైగా నీటిని నిల్వచేయగల "ఓవర్ హెడ్ టాంకు" నిర్మాణం జరిగింది. ఇంతవరకు ఆ టాంకులో నీళ్ళు నింపలేదు. పైగా ఏండ్ల గడువు, రింగు రోడ్డులోని కొన్ని ప్రాంతాలకు నీళ్ళిచ్చడానికి గురిఅవుతున్నదు. ముఖ్యంగా మెట ప్రాంతాలలో. నెల్లూరుబజారు మంచి "క్యూ"లో నిలుచుని నీళ్ళు పట్టుకొంటున్నారు. కొన్ని చోట్ల తోపులాటగానే పంపులు దగ్గరగట్టి నీటిని నిల్వ చేస్తున్నారు. మంచినీటి ఇబ్బందివల్ల హోటళ్ళలో "ఉప్పు" నీటిని, "మంచి" నీటిని కలిపి ఇస్తున్నారు కాపీకి మరొక రుచిని హోటళ్ళ యజమానులు కల్పించారు

ఓవర్ బ్రిడ్జి పరిసరాలు

గుంటూరు పట్టణం నడిబొడ్డున ఓవర్ బ్రిడ్జి నిర్మాణం జరిగింది. ఈ బ్రిడ్జి నడవడానికి ఎంతో అందాన్ని ఇచ్చింది. కాని, బ్రిడ్జి పరిసరాలు అనారోగ్యకరంగా వుంటున్నాయి. బ్రిడ్జి చుట్టూ చిన్నదిన్న పాకలు, గుడిసెలు వేసి ఆ ప్రాంతంలో పరిశుభ్రత లేకుండా చేశారు. ఓవర్ బ్రిడ్జిపై విద్యుత్ దీపాలు మొత్తం ఎగిరిపోయాయి. రాత్రిపూట ఈ వంతెనపై ప్రయాణం చేయడం కష్టంగా వున్నది. కేటు దొంగల బెడద కూడా ఎక్కువైంది.

కళాశాలలలో రద్దీ

ఈ యేడాది కళాశాలలో ప్రవేశం జాబితాపై మరిన్ని పట్టు కనిపిస్తుంది. ప్రభుత్వం, ప్రయివేటు కళాశాలలో ఈ సంవత్సరం చాలా రద్దీ వున్నది. ఎది ఏమైనప్పటికీ, కళాశాలలో ప్రవేశం అందరికీ లభించినట్లు కనిపించడం.

ఈ సంవత్సరం కాన్వెంట్సులో కూడా, ప్రైమరీ, సర్వరీ, ఇంగ్లీషు మీడియం తరగతులకు పాఠశాలలకు తెరిచిన వారంరోజులకే పూర్తయినవి. అలాగే పెడగోజీ ప్రవేశ పరీక్షతరగతులలో కూడా తెరచిన వారం రోజులకే పూర్తయినవి. విద్యార్థులు, తల్లిదండ్రులు సకాలంలో నిరాశ చెందారు.

మంత్రులు లేని జిల్లా

గుంటూరు జిల్లా ప్రస్తుతం మంత్రులు లేని జిల్లా అయింది. స్వాతంత్ర్య సమరయోధులుగా పేరు పొందిన రాష్ట్రంలో వున్నప్పుడు కూడా గుంటూరుజిల్లాకు మంత్రి వర్గంలో సముచిత ప్రాతినిధ్యం వుండేది. ముఖ్యమంత్రి తన కూడా బాలకాలం గుంటూరు జిల్లాకే చెందినవారు. అటి తరువాత ఇప్పుడు మంత్రులు పదిమందిదాకా అయారు. కేంద్రంలో మాత్రం ఇదరు కాబినెట్ హోదా గల మంత్రులున్నారు.

పెనుమరు కి చెందిన ముఖ్యమంత్రి గుంటూరు—విజయవాడ మధ్యనున్న కనకమూరు గ్రామ సమీపంలో విద్యా విజ్ఞానాభివృద్ధికి కంప్యూటర్ పరిశోధనకు శ్రీకారం చుట్టారని. దీని తన్నిపద్ధతి విస్తృత ప్రాతిపదికన ప్రారంభోత్సవం జరిగిందని తెలుస్తున్నది. ముఖ్యమంత్రి రాక వార్తతో జిల్లాలో రాజకీయ సంచలనం ప్రారంభమైనది.

రాష్ట్ర మంత్రివర్గంలో స్థానంకోసం ఎవరికి వారు ప్రయత్నాలు చేస్తున్నారు. ఎవరు సెగులారో వేచి చూడాలి.

— డి.

జనవాక్యం

ముత్తగూడెంలోని చెక్‌పోస్టు భవనానికి మరమ్మతులు

కృష్ణా జిల్లా తిరువూరు గ్రామానికి మైలవరం దూరంలో ఖమ్మం జిల్లాకు చేరిన ముత్తగూడెం అనే గ్రామమున్నది. ఆ గ్రామంలో పూర్వపు రోజుల్లో ప్రభుత్వానికి వసూలయిన కస్టమ్స్ చెక్‌పోస్టు భవనం వున్నది. అది పోలీసుశాఖ రోజులలో ప్రజల కోర్టుకు గురిఅయిన కారణాన అక్కడక్కడ దెబ్బతిన్నప్పటికీ ఇప్పటికీ ప్రహరీగోడతో పటిష్టంగా వున్నది.

దీనిని మరికొంతమేర గదులలో కూడినవారికి తగిన మరమ్మతులు చేస్తేచాలు ప్రభుత్వానికి ఉపయోగపడే స్థితిలో వున్నది. ముత్తగూడెం తెలంగాణాకు ఇటు ఆంధ్ర ప్రాంతానికి అందుబాటులో వుండడంవల్ల ఆ భవనాన్ని వినియోగించడం అవసరం. దానిని ఒక అతిథి గృహంగా ఉపయోగించు, ఉపయోగించు, రహదారి బంగాళాగానైనా ఉపయోగించవచ్చు.

నిరుద్యోగంగా వున్న ఈ భవనాన్ని ఉపయోగంలోకి తెచ్చుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

సుబారావు రామచంద్రరావు,
అధ్యక్షులు, తిరువూరు.

సూపర్‌బజార్‌ద్వారా సబ్సిడీలు

సబ్సిడీ నిత్యావసర వస్తువులలో ఒకటి. దానిని కిత్యం ప్రతివాడు వాడుతుంటాడు.

ఇటీవల సూపర్‌బజారు ద్వారాలద్వారా సబ్సిడీకొరత ఎప్పుడోనప్పటినుంచి పి. డి. కార్డులవారికిమాత్రమే ఇస్తున్నారు. ఎ. పి. కార్డులకు ఇవ్వకుండావుండడం అనేది పక్షపాత ధోరణికాదు. ఎందువల్లనంటే ఇటీవలే బ్లాక్‌లో అమ్మే వస్తువులధర పెరగకుండా, ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా చూడడమే సూపర్‌బజార్ ప్రధానోద్దేశం. అలాంటిప్పుడు ఏ వస్తువులు అయినా కొందరి గుత్తలవద్ద కార్డులకు ఇచ్చి కొందరికి ఇవ్వకుండా వుండడం దారి అన్యాయం.

కనుక అన్నిరకాల గుత్తులవద్ద కార్డులవారికి సబ్సిడీ, ఇతర వస్తువులు ఇచ్చి న్యాయం చేయాలని, ధరలు అదుపులో వుండేలాచేయాలని ప్రభుత్వంవారిని, సూపర్‌బజార్ అధికారులను కోరుతున్నాను.

సి.హెచ్. వి. కృష్ణారావు,
లక్ష్మీపేట, విజయవాడ—10.

కోపరేటివ్ బ్యాంకులలో డిపాజిట్స్‌పైవడ్డీ హెచ్చింపు

బొంబాయి, ఆగస్టు 26— కొ ఆపరేటివ్ బ్యాంకులలో డిపాజిట్స్‌పై వడ్డీలను పెంచుకున్నట్లు రిజర్వుబ్యాంకు వెల్లడించింది. అయితే పేరింగ్స్ అకౌంట్స్‌పై వడ్డీని 5.5 శాతం మాత్రమే వుంచింది

ప్రత్యేక మానిటరింగ్ అధికారులు లాంటి పరికరాలకు ఇచ్చే అప్పులపై 15 శాతం వడ్డీ తీసుకోవలసిందిగా ఆదేశించింది. అంటే, ఇప్పుడు వున్న వడ్డీ రేటును రెండు నుంచి మూడుశాతం పెంచింది.

కడదిన నెల నాటికి వ్యాపార వ్యాపారులకు తొమ్మిది శాతానికి వడ్డీరేటును పెంచిన తరువాతకు చర్య గైకొన్నది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో గల ప్రాథమిక సహకార సంఘాల పేరింగ్స్ అకౌంట్స్‌పై 5.5 శాతం వడ్డీ ఇవ్వాలని. ఈ రేటు ఆగస్టు 16 వ తేదీ నుంచి అమలులోకి వస్తుందని. ఏప్రిల్ 2 నుంచి ఇవ్వబడిన అప్పులకు ఇదే రేటు వర్తిస్తుందని ఆర్బీఐ పేర్కొన్నది.

వారం, పది రోజులలో రాష్ట్రానికి కొత్త గవర్నర్ నియామకం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి

హైదరాబాద్ ఆగస్టు 26 రాష్ట్ర గవర్నర్ శ్రీ ఇందూభాయ్‌పటేల్ పదవిలో కొత్త గవర్నర్ వారం, పదిరోజులలో నియమితులయ్యే అవకాశాలు వున్నాయని విశ్వసనీయవర్గాల ద్వారా తెలుస్తున్నది.

శ్రీ పటేల్ పదవీకాలం 1973 ఏప్రిల్ నెలతో ముగిసినప్పటికీ, రాష్ట్రపతి కొర్కెపై ఆయన కొనసాగుతున్నారు.

"ఆత్మహత్యాదళం"

పట్నా, ఆగస్టు 27— బీహారు సర్వోదయ సమితి మండల్ 200 మంది సభ్యులతో కూడిన "ఆత్మహత్యాదళాన్ని" ఏర్పాటు తీయాలని నిర్ణయించింది.

ప్రభుత్వం ఎక్కడ అణచివేత చర్యకు పూనుకున్నా అక్కడికి వీరు వెళ్ళి, తమ ప్రాణాలు త్యాగం చేయడానికి కూడా సిద్ధపడి పనిచేస్తారని. ఎదుర్కొంటూరని సమితి కార్యదర్శి శ్రీ త్రిపురారి శరణ్ సింగ్ చెప్పారు.

త్వరితగతిన శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం

ప్రధానికి శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 26 — రాయలసీమలో ఉర్పికి పరిసరాలకు తొలగింపబడినవారికి శ్రీశైలం ప్రాజెక్టును త్వరితగతిని పూర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ శాసనమండలి చైర్మన్ శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య నేడు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని కలుసుకొని విజ్ఞప్తి చేశారు.

ఆయన హోం మంత్రి శ్రీ చవ్హాన్‌ను కలుసుకొని రాత్రంతా ఢిల్లీలో వి పరిస్థితి గురించి వివరించారు

నేతాజీ పర్యావరణ సంఘం నివేదిక

న్యూఢిల్లీ, ఆగస్టు 27— ఆకాశవాణి కార్యక్రమాలపై నివేదిక ఇవ్వడానికి నేడు నివేదికను చేసిన పార్లమెంటు సభ్యులు చేయడానికి హోం మంత్రి శ్రీ యశ్వంత్‌రావ్ చవ్హాన్ నిర్ణయించినట్టు అధికార వర్గాలు తెలిపాయి. ఈ సమస్యలతో ప్రసంగించిన అనంతరం ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి.

"ఆత్మహత్యాదళం"

పట్నా, ఆగస్టు 27— బీహారు సర్వోదయ సమితి మండల్ 200 మంది సభ్యులతో కూడిన "ఆత్మహత్యాదళాన్ని" ఏర్పాటు తీయాలని నిర్ణయించింది.

ప్రభుత్వం ఎక్కడ అణచివేత చర్యకు పూనుకున్నా అక్కడికి వీరు వెళ్ళి, తమ ప్రాణాలు త్యాగం చేయడానికి కూడా సిద్ధపడి పనిచేస్తారని. ఎదుర్కొంటూరని సమితి కార్యదర్శి శ్రీ త్రిపురారి శరణ్ సింగ్ చెప్పారు.

పరిపాలనాదక్షుడు శ్రీ జట్టి

ఉప రాష్ట్రపతి శ్రీ జట్టి దానప్పజట్టి పదవీ విరమణ, ఓరిమికి పేరెన్నికగన్న రాజకీయవేత్త.

పోటీగా ఐక్యవలసగా వుండే ఈయన అనారోగ్యపు పరిపాలనావలసినవారు. వైవిధ్యత్వం ఏ అనుభవం పాలిపారవశ్యక్తిగా కర్నాటకలో పనిచేస్తారు

కర్నాటక రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా కొల్లూరులో 1912 సెప్టెంబరు 10వ తేదీ జన్మించిన శ్రీ జట్టి బీజాపూర్, కొల్లాపూర్ లలో విద్యాభ్యాసం చేసి, లా డిగ్రీ పొందారు.

లాయరుగా కొంతకాలం ప్రాక్టీసుచేసిన తరువాత రాజకీయాలలో దిగి, మాజీ వ్యవసాయ సంస్థానమైన జమఖండీలో ప్రజా పరిషత్తుకు నాయకత్వం వహించి, సంస్థాన ముఖ్యమంత్రి పదవిని అధిష్ఠించారు.

1948 లో అప్పటి బొంబాయి రాష్ట్రంలో జమఖండి సంస్థానం విలీనం కావడంతో అప్పటి బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ బి. జి. ఖేర్‌కు ఆయన సాన్నిహిత్యం కార్యదర్శిగాను దాదాపు సంవత్సరాల తరువాత ఉప మంత్రిగాను నియమితులైనారు.

భాషాపరమైన రాష్ట్రనిర్మాణం తరువాత ఆయన మైసూరు లెజిస్లేటివ్ అసెంబ్లీకి ఎన్నికైనారు 1958 లో తీవ్ర ప్రత్యర్థి అయిన శ్రీ నిజలింగప్పను త్రోసివేసి, మైసూర్ ముఖ్యమంత్రికావడంతో ఆయన పేరు ప్రత్యేకంగా వెలుగులోకి వచ్చింది

అంతకుపూర్వం ఆయన రాష్ట్ర మంత్రి పదవి స్వీకరణల సమయం అధ్యక్షులుగా మైసూరులో మూడ్సార్లు. కొండారి పద్మతులలో అనేకసార్లు మార్పులకు కారణమైనారు.

1962 లో ఆయన తిరిగి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎన్నికైనప్పటికీ. ఆయన ముఖ్యమంత్రిగా తిరిగి ఎన్నిక కాలేకపోయారు గాని, మరల ముఖ్యమంత్రి అయిన శ్రీ నిజలింగప్ప మంత్రివర్గంలో మొదట ఆర్థిక శాఖ మంత్రిగాను, ఆ పిమ్మట ఆహార శాఖ మంత్రిగాను వున్నారు.

1967 లో మరల తిరిగి రాష్ట్ర అసెంబ్లీ

కృష్ణాజలాల నివేదికను గెజెట్‌లో ప్రకటించరాదట

కేంద్రానికి కర్ణాటక కౌన్సిల్ అభ్యర్థన

బెంగళూరు, ఆగస్టు 27—కృష్ణాజలాల ట్రిబ్యునల్ నివేదికను 'అన్యాయమైనది పక్షపాతమైనది' పేర్కొంటూ దాన్ని గెజెట్‌లో ప్రకటించరాదని కర్ణాటక శాసన కౌన్సిల్ ఏకగ్రీవంగా కోరుతూ విన్న తీర్మానించింది తీర్మానాన్ని ప్రతిపక్ష నాయకుడు శ్రీ రామకృష్ణ హెగ్డే ప్రతిపాదించారు.

(ట్రిబ్యునల్ నివేదికను గెజెట్‌లో ప్రకటించినప్పటి అది అమలు అవుతుంది దాని ఇక అప్పీలుకు అవకాశం వుండదు.)

ట్రిబ్యునల్ చర్చలకుంటి ఉపసంహరించుకుంటూ రాష్ట్ర అడ్వకేట్ జనరల్ తీసుకున్న వైఖరిని కౌన్సిల్ ఆమోదించింది. అసెంబ్లీ ఇదివరకే ఈ తర్కాన్ని ఆమోదించింది.

తీర్మానంపై జరిగిన తర్కానికి సమాధానం చెబుతూ ట్రిబ్యునల్ నివేదికను రాష్ట్రానికి జరిగిన మోస అన్యాయంగా ముఖ్యమంత్రి అభివర్ణించారు అయితే దీనికి రాజకీయ కారణాలను తాను అంటకట్టదలచలేదని పేర్కొన్నారు. కాని క్రమబద్ధమైన పద్ధతిలో ట్రిబ్యునల్ వున్నందున వ్యతిరేకమైన నిర్ణయాన్ని తాను ఆశించానని ముఖ్యమంత్రి చెప్పారు.

నదిలో ప్రవహించే నీటిని అందనీయనందుకు ఒక వంక ఏర్పాటు చేయాలని మూడేళ్లు ట్రిబ్యునల్ ముందుకు వెళ్లాడా నివేదికను తప్పు చేసిందని ఈ నివేదికను కర్ణాటక అమోదించినప్పటికీ ఆంధ్రప్రదేశ్ తిరస్కరించినందు దాని పదఘట్టాన్ని రద్దు, అన్నదే తమకు అన్యాయం జరుగుతోందని తాము భావించామని, ట్రిబ్యునల్ నుంచి ఈ విధానాన్ని మార్చాలన్న అభిప్రాయం కూడా చేశామని ముఖ్యమంత్రి వివరించారు.

రాష్ట్రంపట్ల ట్రిబ్యునల్ వైఖరిలో మార్పు లేనందున, ఈ వైఖరికి కారణం తెలియజేసే దుకు తర్కం నుంచి ఉపసంహరించుకోవలసిందిగా అడ్వకేట్ జనరల్‌ను ప్రభుత్వం కోరిందని ఆయన చెప్పారు

రాష్ట్రం తరపున వాదనలు ప్రవేశపెట్టే ట్రిబ్యునల్ అగ్రహానికి వ్యక్తంచేసే వ్యాఖ్యానాలు చేసేదని ఆయన అన్నారు. అంతే రాసినామాలు ఒత్తిడులు ఇందుకు వదిష్కారంకాదని ముఖ్యమంత్రి చెబుతూ ప్రతిపక్ష నాయకుడు శ్రీ రామకృష్ణ హెగ్డే సూచనను తిరస్కరించారు.

అంతకుముందు ప్రతి శ్రీ సాయకుడు శ్రీ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాజకీయ ఒత్తిడి అవసరమని. ఇందుకు ప్రయత్నాలు పూర్తి సహకారం అవ్వగలదని చెప్పారు

కాంగ్రెస్ నాయకుడు శ్రీ ఎస్. శివప్ప ట్రిబ్యునల్ ద్వంద్వ ప్రమాణాలు అనుసరిస్తున్నదని. ట్రిబ్యునల్ నివేదిక రాష్ట్రానికి పక్షపాత అన్యాయం చేసిందని ఆరోపించారు.

శ్రీ మారేపల్లి రామచంద్రకవి శతజయంతి ఉత్సవం

అక్టోబరులో జరపడానికి విశాఖ రచయితల నిర్ణయం

విశాఖపట్నం, ఆగస్టు 27— విశాఖ రచయితల సంఘం కార్యవర్గం సభ్యులు ఈ నెల 26 వ తేదీ సాయంత్రం ఇక్కడ హిందూ రిడింగు రూములో సమావేశమై వచ్చే అక్టోబరు నెలలో శ్రీ మారేపల్లి రామచంద్రకవి శతజయంతి జరుపుటకు నిశ్చయించారు. ఈ సందర్భంలో ఆయనకి కాస్త్రధారి శిలావిగ్రహం కానుకగానికి అయిన జీవిత సంగ్రహం ప్రచురించడానికి నిర్ణయం తీసుకున్నారు.

ఈ కార్యక్రమం జయప్రదంగా జరిపించడానికి ఒక సంఘం ఏర్పాటు చేయడానికి నిశ్చయించారు

ఈ సంవత్సరం బి. ఏ. బి. కామ్, రెండవ సంవత్సరం విద్యార్థులకు ఆధునిక కవిత్వం పేర "అంధ్ర వ్యావహారిక" అనే గ్రంథాన్ని నిర్ణయించారని ఇది ఆధునిక కవిత్వాన్ని వ్యవహారిక భాషను అక్షరాలతో హేళనచేస్తూ కించిస్తూ ప్రాయిడిన పద్యం అని, వ్యవహారిక భాషను నిర్వహించే విద్యాలయ స్థాయిలో ప్రవేశపెట్టిన ఈ తీర్మానంలో యిల్లాంటి గ్రంథాన్ని పాఠ్యగ్రంథంగా నిర్ణయించడమనేది కేవలం అవమానకరమైన దోరణిగా నిర్ణయించవలసిందిగా అభిప్రాయపడుతున్నది. అందువల "బోర్డ్ ఆఫ్ స్టడీస్ వారి నిర్ణయాన్ని గురించి ఒక తీర్మానం చేశారు ఈ తీర్మానాన్ని వెంటనే పాఠ్యగ్రంథాల జాబితా నుంచి తొలగించి దివిసాన వేరే పుస్తకాన్ని నిర్ణయించవలసిందిగా విశ్వవిద్యాలయాధికారుల్ని కోరుటకు సమావేశంలో ఎన్నుకున్నారు

బి. ఇడి. పరీక్షలు

అక్టోబరు 21 నుంచి ప్రారంభం

వ్యాలేరు, ఆగస్టు 27— ఆంధ్ర విశ్వవిద్యాలయం బి. ఇడి సప్లిమెంటరీ పరీక్షలు 1974 అక్టోబరు 21 వ తేదీ సోమవారం ప్రారంభం కానున్నవని పరీక్షల కంట్రోలర్ ఒక ప్రకటనలో తెలియచేశారు. అభ్యర్థులు ఈనెల 31 వ తేదీలోగా దరఖాస్తులు ఫీజు చెల్లించిన చలానాలతో పాటు ఎగ్జామినేషన్ కంట్రోలర్‌కు పంపాలి 31 వ తేదీ తర్వాత వచ్చే దరఖాస్తులను అంగీకరించడం జరుగదనికూడా ఆయన పేర్కొన్నారు

వర్గీకృత ప్రకటనలు

ప్రకటన

